


## చిరుమర్రి చెరువుకు మహర్దశ

రూ. 2.90 కోట్లతో పర్యాటక సొగసులు

ముదిగొండ మండల కేంద్రంలో 40 లక్షలతో నూతన గ్రంథాలయ భవనం

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

2

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

శుక్రవారం | 18 | సెప్టెంబర్ | 2026 | పేజీలు: 08


# భూమొకటి రికార్డులు రెండు?




సర్వే నంబర్ల తారుమారు ?

అనుమతులొకటి నిర్మాణం మరోచోట

నందిపేట్‌లో 667/2-667/3 భూములపై దుమారం....!

ఒక సర్వే నంబర్..

నిర్మాణం మరో సర్వే నంబర్‌లోనా.....?

డీటీసీపీ, పంచాయతీ, ఇరిగేషన్ అనుమతులు ఎక్కడ?

రికార్డులపై సమగ్ర విచారణకు ప్రజల డిమాండ్......!



ఆర్మూర్, అక్షిత బ్యూరో: భూమొకటి... రికార్డులు రెండు సృష్టించారు. అనుమతులు ఒక దగ్గర... నిర్మాణం మరోచోట. రెవిన్యూ, సబ్ రిజిస్ట్రార్ అధికారులు తలచుకుంటే ఏదైనా సాధ్యమే అనేందుకు నందిపేట్ లో నిర్మితమవుతున్న షట్టర్ల నిర్మాణం సాక్షాత్కరిస్తుంది. నందిపేట్ మండలంలో సర్వే నంబర్ 667/2, 667/3 భూములకు సంబంధించి జరుగుతున్నట్లు చెబుతున్న పరిణామాలు ఇప్పుడు అధికారుల పనితీరుపై తీవ్ర ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. సుమారు 20 గుంటల విస్తీర్ణంలో కమర్షియల్ షట్టర్ల నిర్మాణం జరుగుతున్నట్లు స్థానికులు చెబుతుండగా, నిర్మాణం జరుగుతున్న భూమి సర్వే నంబర్‌కు, అనుమతుల కోసం ఉపయోగించినట్లు చెబుతున్న సర్వే నంబర్‌కు మధ్య వ్యత్యాసం ఉందనే ..మిగతా 2లో

## విమోచన స్ఫూర్తి చిరస్మరణీయం

వీరుల చరిత్ర భావి తరాలకు స్ఫూర్తి

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

ఫోటో ఎగ్జిబిషన్‌ను సందర్శించి చాలాసేపు గడిపిన ఉపరాష్ట్రపతి

స్వాగతం పలికిన నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి




షాద్ నగర్, అక్షిత ప్రతినిధి : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా ..మిగతా 2లో

## సకల సదుపాయాలతో అంబేద్కర్ భవన్

అంబేద్కర్ భవన్ స్థల పరిశీలన చేసి మంత్రి అడ్లూరి



కరీంనగర్, అక్షిత బ్యూరో : కరీంనగర్ పట్టణం లోని అంబేద్కర్ భవన్ కు కేటాయించిన స్థలాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో పాటు అధికారులతో కలిసి పరిశీలించారు. భగత్ నగర్ లోని సర్వే నెంబర్ 1104/22 లో గల స్థలంలో అన్ని వసతులతో అంబేద్కర్ విజ్ఞాన్ భవన్ నిర్మాణం చేస్తామని మంత్రి తెలిపారు. హైదరాబాద్ స్థాయిలో అన్ని వసతులు కల్పించి విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు ఉపయోగపడే విధంగా భవన నిర్మాణం చేయడానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

## విమోచన స్ఫూర్తి చిరస్మరణీయం

**మొదటి పేజీ తరువాయి...**

పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి, విమోచన పోరాట యోధులకు నివాళులర్పించారు. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్, జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు, ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

**విమోచన పోరాట చరిత్ర ఎంతో గొప్పది ఉపరాష్ట్రపతి**

ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి సిపి. రాధాకృష్ణన్ మాట్లాడుతూ నిజాం పాలనను ఎదిరించిన గడ్డ తెలంగాణ అని పేర్కొన్నారు. హైదరాబాద్ విమోచన, భారతదేశంలో ఏకీకరణ కోసం ప్రాణత్యాగం చేసిన వారిని స్మరించుకోవడం గౌరవంగా ఉందన్నారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ కృషితో హైదరాబాద్ భారత్‌లో ఏకీకరణ జరిగిందని పేర్కొంటూ, విమోచన పోరాటంలో మరుగునపడిన వీరుల చరిత్రను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు.

**బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు చరిత్రను విస్మరించాయి: కిషన్ రెడ్డి**

కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ విమోచన పోరాటంలో ఎంతో మంది ప్రాణత్యాగాలు చేశారని, అలాంటి గొప్ప చరిత్రకు గత ప్రభుత్వాలు తగిన గుర్తింపు ఇవ్వలేదని విమర్శించారు. హైదరాబాద్ సంస్థానంలో భాగంగా ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల్లో సెప్టెంబర్ 17ను విమోచన దినోత్సవంగా నిర్వహిస్తున్నప్పటికీ తెలంగాణలో గతంలో ఎందుకు అదే విధంగా నిర్వహించలేదని ప్రశ్నించారు.

**విమోచన చరిత్ర ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆసక్తిగా తిలకించిన ఉపరాష్ట్రపతి**

పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ విమోచన చరిత్ర ఫోటో ఎగ్జిబిషన్‌ను ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఆసక్తిగా సందర్శించి చాలాసేపు గడిపారు. హైదరాబాద్ సంస్థానంలోని నాటి పరిస్థితులు, నిజాం పాలన, ప్రజల పోరాటం, విమోచన ఉద్యమంలోని వివిధ ఘట్టాలు, అమరవీరుల త్యాగాలకు సంబంధించిన ఛాయాచిత్రాలు, పత్రాలను ఆయన పరిశీలించారు.

ఎగ్జిబిషన్ వద్ద తెలంగాణ విమోచన కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్‌కు స్వాగతం పలికారు. అనంతరం ప్రదర్శనలోని చారిత్రక ఛాయాచిత్రాలు, పత్రాల నేపథ్యాన్ని ఆయనకు వివరించారు. ఎగ్జిబిషన్ కమిటీ సభ్యులు డా. ప్రకాశ్ రెడ్డి, బండా కార్తీక పాల్గొన్నారు. వేదుకల్లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక నృత్య రూపకంలో నిజాం పాలన, రాజాకార్ల దురాగతాలు, ప్రజల పోరాటం, అమరవీరుల త్యాగాలను కళాకారులు నృత్యం, సంగీతం, అభినయం ద్వారా ఆవిష్కరించారు. సాయుధ బలగాల కవాతు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## కె.ఆర్.ఆర్ లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



**కోదాడ అక్షిత ప్రతినిధి:** కె. ఆర్. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల కోదాడలో1948 సెప్టెంబర్ 17న నిజాం రాచరికపు వ్యవస్థను కూలదోసి ప్రజా పాలనకు నాంది పలికిన రోజును పురస్కరించుకొని "ప్రజా పాలన వేడుకలను" కళాశాలలో నిర్వహించడం జరిగింది. ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ నారు రమణారెడ్డి సర్దార్ వల్లభాయ్ పటేల్ ,గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల సమర్పించి నివాళు లర్పించిన అనంతరం మూడు రంగుల జెండాను ఎగురవేసి విద్యార్థులను చైతన్యపరిచారు. తదనంతరం జరిగిన చైతన్య సదస్సులో ప్రిన్సిపాల్ రమణారెడ్డి మాట్లాడుతూ ప్రజలే పాలనకు కేంద్రంగా ఉండాలి అనే ఉద్దేశంతో ఈ రోజును "ప్రజా పాలన దినోత్సవం గా" జరుపుకుంటున్నారని, ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో విద్యార్థులు సామాజిక స్పృహతోని, చైతన్యంతో సాగి ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి, తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆర్. పిచ్చిరెడ్డి, జి.యాదగిరి,వి. బల భీమారావు, పి.రాజేష్,ఎం. రత్నకుమారి,బి. రమేష్ బాబు,జి. వెంకన్న,కె. రామరాజు,జి.రవి కిరణ్,కె.సతీష్,జి. నాగరాజు,ఎస్. గోపికృష్ణ,ఈ. నరసింహారెడ్డి,ఎస్. కె.ముస్తఫా, ఎస్.కె.ఆరిఫ్ అలీ, కలకొండ శాంతయ్య, ఎన్. జ్యోతిలక్ష్మి, ఆర్.చంద్రశేఖర్, ఎస్.వెంకటేశ్వర చారి,టి.మమత, డి.ఎస్.రావు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చిరుమర్రి చెరువుకు మహర్దశ

**రూ. 2.90 కోట్లతో పర్యాటక సొగసులు**

**ముదిగొండ మండల కేంద్రంలో 40 లక్షలతో నూతన గ్రంథాలయ భవనం**

**అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** చిరుమర్రి చెరువు వద్ద రూ. 2.90 కోట్లతో పర్యాటక వసతుల అభివృద్ధి పనులకు రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపన చేశారు. ఖమ్మం జిల్లాలోనిచిరుమర్రి చెరువును ఆకర్షణీయమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ జిల్లాలో పర్యాటకాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని స్థానికులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేలా చెరువును సుందరీకరిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు కోసం వైవీటీ సి శాఖ ద్వారా రూ. 2.90 కోట్ల పరిపాలనా అనుమతులను ప్రభుత్వం మంజూరు చేసింది. నిర్ణీత ఆరు నెలల గడువులోగా పనులన్నింటినీ పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఇక్కడ పర్యాటకుల సౌకర్యార్థం రెండు ఫుడ్ కియోస్క్‌లు (ఆహార శాలలు) విశ్రాంతి కోసం సుందరమైన గెజిబోలు ఆధునిక టాయిలెట్ బ్లాక్ మెరుగైన విద్యుద్దీకరణ, ఆకర్షణీయమైన ల్యాండ్‌స్కేప్ హార్డ్‌స్కేప్ తోటలు నడక దారులు మరియు విశాలమైన పార్కింగ్ వసతులను అందుబాటులోకి తీసుకురానున్నారు. త్వరలోనే పనులన్నీ పూర్తి చేసి ఈ పర్యాటక కేంద్రాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని అధికారులు తెలిపారు.

**ముదిగొండలో రూ. 40 లక్షలతో నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

ముదిగొండ మండల కేంద్రంలో గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో రూ. 40 లక్షల వ్యయంతో చేపడుతున్న నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపన చేశారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు నిరుద్యోగులు ప్రజలకు ఆధునిక వసతులతో కూడిన సమాచారాన్ని అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ గ్రంథాలయ భవన నిర్మాణం వేగవంతంగా పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత ఈ గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ముదిగొండ మండలంలోని వనంవారి కృష్ణాపురం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 20 లక్షలతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టీవీఎస్ దివాకర పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సుడా చైర్మన్ దుర్గాప్రసాద్ విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి

# భూమొకటి రికార్డులు రెండు ?



**మొదటి పేజీ తరువాయి...**

ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ఒక భూమి.. మరో సర్వే నంబర్ రికార్డులతో అనుమతులా?**

స్థానికుల ఆరోపణల ప్రకారం 667/2లో నిర్మాణం జరుగుతుండగా 667/3కు సంబంధించిన భూమి రికార్డులను ఉపయోగించుకొని అనుమతులు పొందారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఆరోపణల్లో వాస్తవం ఎంత? ఎవరి పేరుపై ఏ సర్వే నంబర్ ఉంది? రిజిస్ట్రేషన్లు ఎప్పుడు జరిగాయి? మ్యుటేషన్ ఎందుకు జరగలేదు? తరువాత రికార్డుల్లో పేర్లు ఎలా మారాయి? అనే అంశాలపై అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది.

సర్వే నంబర్ మారితే భూమి మారిపోతుందా? రికార్డుల్లో ఉన్న నంబర్‌తో అనుమతి తెచ్చుకుని వాస్తవంగా మరో భూమిలో నిర్మాణం చేయవచ్చా? అన్న ప్రశ్నలు నందిపేట్ ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

**డీటీసీపీ అనుమతి ఉందా? పంచాయతీ అనుమతి ఎవరిచ్చారు?**

కమర్షియల్ షట్టర్ల నిర్మాణానికి డీటీసీపీ/ సంబంధిత టౌన్ ప్లానింగ్ అనుమతులు ఉన్నాయా? గ్రామపంచాయతీ నుంచి బిల్డింగ్ పర్మిషన్ తీసుకున్నా రా? ఎన్ని షట్టర్లకు అనుమతి ఇచ్చారు? అనుమతి ఏ సర్వే నంబర్‌పై ఉంది? అనుమతిలో పేర్కొన్న నిర్మాణం, ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణం ఒకటేనా?

ఈ ప్రశ్నలకు పంచాయతీ పాలకవర్గం, కార్యదర్శి, సంబంధిత అధికారులు ప్రజలకు సమా ధానం చెప్పాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

అనుమతి గృహ నిర్మాణానికి తీసుకుని వాస్తవంగా వాణిజ్య షట్టర్లు నిర్మిస్తున్నారా? అనే అంశాన్ని కూడా అధికారులు స్థల పరిశీలన చేసి తేల్చాలని కోరుతున్నారు.

**చెరువు పక్కనే నిర్మాణమా? ఎఫ్ టిఎల్, బఫర్ జోన్ ఎక్కడ?**

ఈ ప్రాంతం చెరువు పరిసరాల్లో ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. గతంలో ఇరిగేషన్ అధికారులు నోటీసులు ఇచ్చినట్లు కూడా వారు చెబుతున్నారు. అలాంటప్పుడు ప్రస్తుత నిర్మాణం ఫ్టిఎల్ పరిధిలో ఉందా? బఫర్ జోన్‌లో ఉందా? ఇరిగేషన్ అధికారులు స్థలాన్ని తిరిగి సర్వే చేశారా? నిర్మాణానికి ఎన్ ఓసి ఇచ్చారా?

నీటి వనరుల రక్షణకు సంబంధించిన నిబంధనలు అమలులో ఉన్నప్పుడు చెరువు పరిసరాల్లో జరుగుతున్న నిర్మాణంపై సంబంధిత శాఖలు ఎందుకు స్పష్టమైన చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ఇరిగేషన్ అధికారులకు గతంలో విషయం తెలిసి ఉంటే.. ఇప్పుడు నిర్మాణం ఎలా కొనసాగుతోంది?

నోటీసులు ఇచ్చిన తరువాత తీసుకున్న చర్యలేమిటి?

ప్రస్తుతం నిర్మాణానికి అనుమతులు ఉంటే ఆ అనుమతుల ఆధారం ఏమిటి?

ఈ ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది.

పంచాయతీ సిబ్బందికి కనిపించలేదా?

ఒకటి రెండు రోజుల్లో పూర్తయ్యే చిన్న నిర్మాణం కాదు. సుమారు 20 గుంటల విస్తీర్ణంలో కమర్షియల్ షట్టర్ల నిర్మాణం జరుగుతున్నట్లు స్థానికులు చెబుతున్నా గ్రామపంచాయతీ అధికారులు దీనిపై తనిఖీ చేశారా? లేదా? అనే ప్రశ్న తలెత్తుతోంది.

సర్పంచ్‌కు సమాచారం ఉందా? పంచాయతీ కార్యదర్శి స్థలాన్ని పరిశీలించారా? నిర్మాణ అనుమతులు తనిఖీ చేశారా? అనుమతులు లేకుంటే నోటీసులు ఎందుకు ఇవ్వలేదు?

ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు అంటున్నారు.

**రికార్డులు బయటపెడితే అసలు నిజం తెలుతుంది**

667/2, 667/3 సర్వే నంబర్లకు సంబంధించిన పహణీ, పట్టా వివరాలు, మ్యుటేషన్ రికార్డులు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, నాలా కన్వర్షన్ ఉత్తర్వులు, సర్వే స్కెచ్, ఫ్ టియల్ మ్యాప్, ఇరిగేషన్ రికార్డులు, డీటీసీపీ/బిల్డింగ్ అనుమతులు బహిర్గతం చేస్తే అసలు విషయం తేలుతుందని ప్రజలు పేర్కొంటున్నారు.

భూమి ఎవరిది?

నిర్మాణం ఏ సర్వే నంబర్‌లో?

అనుమతి ఏ సర్వే నంబర్‌పై?

నాలా కన్వర్షన్ ఏ భూమికి?

డీటీసీపీ అనుమతి ఏ స్థలానికి?

పంచాయతీ పర్మిషన్ ఎన్ని షట్టర్లకు?

ఇరిగేషన్ ఎన్ ఓసీ ఉందా?

టియల్ --బఫర్ జోన్ నిబంధనలు పాటించారా?

ఈ ప్రశ్నలన్నింటికీ ఒకేసారి సమాధానం వచ్చేలా జిల్లా స్థాయి సమగ్ర విచారణ జరపాలని నందిపేట్ మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

అధికారుల మౌనం మరిన్ని అనుమానాలకు తావివ్వకూడదు

భూమి హక్కులు, సర్వే నంబర్లు, నిర్మాణ అనుమతులు, చెరువు పరిరక్షణ వంటి అంశాలు ప్రభుత్వ రికార్డులతో ముడిపడి ఉన్నందున దీనిని సాధారణ వ్యవహారంగా చూడకూడదని ప్రజలు అంటున్నారు.

రికార్డుల్లో తప్పిదం జరిగిందా?

సర్వే నంబర్లు తప్పుగా ఉపయోగించబడ్డాయా?

అనుమతులు వేరే భూమికి తీసుకుని నిర్మాణం మరో భూమిలో జరుగుతోందా?

గతంలో ఇరిగేషన్ నోటీసులు ఇచ్చి ఉంటే వాటిపై చర్యలు ఎందుకు కనిపించడం లేదు?

వీటిపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని కోరుతున్నారు.

జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, తహసీల్దార్, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు, సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు సంయుక్తంగా స్థల పరిశీలన చేసి, రికార్డులు--అనుమతులు--నిర్మాణాన్ని సరిపోల్చి నివేదిక విడుదల చేయాలని నందిపేట్ మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వ భూమి అయితే కాపాడాలి.. ప్రైవేట్ భూమి అయితే రికార్డులు స్పష్టం చేయాలి.. అనుమతులు ఉంటే బయటపెట్టాలి.. ఉల్లంఘనలు ఉంటే చర్యలు తీసుకోవాలి.

నందిపేట్ ప్రజల ప్రశ్న ఒక్కటే --- 667/2లో అసలు ఏం జరుగుతోంది? అధికారులు రికార్డులతో సహా సమాధానం చెప్పాలి.

# పేదల భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం

## సీఎం రేవంత్ రెడ్డికి రాజన్న సిరిసిల్ల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** తెలంగాణలో పేదల భూసమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ప్రజాపాలన అంటే ఇందిరమ్మ రాజ్యమని, పేదలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు.

అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం, రాష్ట్రం పేరుతో గత పదేళ్లలో జరిగిన భూ వ్యవహారాలకు సంబంధించిన అనేక అంశాలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. గత తొమ్మిదిన్నరేళ్ల పాలనలో ధరణి, 22ఏ నిబంధనల కారణంగా పేదలు తమ భూముల విషయంలో






అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2,000 ఎకరాలకు పైగా పేదల భూములను 22ఏ జాబితా నుంచి ప్రభుత్వం తొలగించిందని తెలిపారు. పేదల భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.

కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసరాల్లోని మిగులు భూములతో పాటు సిరిసిల్లలోని సుమారు 8,000 ఎకరాల కబ్జా భూములపై కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆది శ్రీనివాస్ తెలిపారు. పెద్దల నుంచి స్వాధీనం చేసుకున్న భూములను అర్హులైన పేదలకు పంపిణీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని అన్నారు.

22ఏ భూముల సమస్యల పరిష్కారం కోసం పేదలకు ఉపయోగపడేలా 12 అంశాలతో కూడిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. పేదల భూసమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు ముగ్గురు సభ్యులతో హైలెవల్ కమిటీని కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

సిరిసిల్లతో పాటు హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాల్లో పేదలు నిర్మించుకున్న ఇళ్లను కూడా నిబంధనల ప్రకారం రెగ్యులరైజ్ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఆది శ్రీనివాస్ తెలిపారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఏ ఒక్క పేదవాడికీ అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.

ప్రజల భూములు, ఇళ్లు, హక్కులకు రక్షణ కల్పిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. ప్రజాపాలన అంటే ఇందిరమ్మ రాజ్యమని, పేదల పక్షాన నిలబడి వారి సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# సర్వీసూ రోడ్డుకు అడ్డంగా భారీ స్తంభం...
# వాహనదారుల ఇక్కట్లు

## రహదారి పనులు పూర్తయ్యేది ఎప్పుడు? తొలగించేది ఎప్పుడు?...

### తొలగించాలని కోరుతున్న వాహనదారులు

**చౌటుప్పల్/ అక్షిత న్యూస్:** చౌటుప్పల్ లో జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతుండడంతో లక్కారం సర్వీస్ రోడ్డుపై వాహనదారులు రాకపోకలు సాగించకుండా భారీ స్తంభాన్ని అడ్డుగా పెట్టారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కార్లలో, ద్విచక్ర వాహనాలలో గ్రామాలలోకి వెళ్లే వాహనదారులు



జాతీయ రహదారి మీదుగా వెళ్లి దర్గా వద్దనుండి తిరిగి గ్రామంలోకి రావలసి వస్తుందని, అంతేకాకుండా అక్కడ సర్వీస్ రోడ్డుపై విద్యుత్ లైట్లు కూడా సరిగ్గా లేకపోవడంతో రాత్రివేళ సర్వీస్ రోడ్డుపై ఏర్పాటు చేసిన భారీ స్తంభం కనిపించక వాహనదారులు ప్రమాదాల భారిన పడే అవకాశం కూడా ఉందని వెంటనే సర్వీసు రోడ్డుపై ఉన్న స్తంభాన్ని తొలగించాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు. రహదారి పనులు పూర్తయ్యేదెప్పుడు? సర్వీస్ రోడ్డుపై భారీ స్తంభాన్ని తొలగించేది ఎప్పుడని? వాహన దారులు ప్రశ్నిస్తున్నారు. వ్యవసాయదారుల వాహనాలు కూడా సర్వీస్ రోడ్డుపై వెళ్లే మార్గం లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. జాతీయ రహదారిపై వాహనల రద్దీ తక్కువగా ఉన్నందువల్ల అధికారులు వెంటనే స్పందించి సర్వీస్ రోడ్డు మీదుగా వాహన రాకపోకలు సాగేవిధంగా సర్వీస్ రోడ్డుకు అడ్డంగా పెట్టిన స్తంభాన్ని తీసివేయాలని వాహన దారులు కోరుతున్నారు.

# క్యాంపు రాయవరం గ్రామంలో
# తెలంగాణ విమోచన దినోత్సవం

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన

### గ్రామ సర్పంచ్ బొల్లు నరేష్ యాదవ్

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం లింగాల మండల పరిధిలోని క్యాంపు రాయవరం గ్రామంలో గ్రామ సర్పంచ్ బొల్లు నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ దగ్గర జాతీయ జెండా ఆవిష్కరించారు

సందర్భంగా తెలంగాణ కోసం పోరాడిన



అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పాఠశాల టీచర్లు, అంగన్వాడి టీచర్లు, గ్రామ యువకులు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు

## ప్రజాపాలన దినోత్సవంలో సర్పంచ్ దర్వాడి కపిల్



**లోకేశ్వరం, సెప్టెంబర్ 17 అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ దర్వాడి కపిల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు అర్హులైన ప్రతి కుటుంబానికి సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కపిల్ అన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువ చేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్,కరోబార్ శ్రీధర్, అంగన్‌వాడీ టీచర్లు,ఆశ కార్యకర్తలు,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా బోగారంలో జాతీయ పతాక ఆవిష్కరణ

## గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం కీలకం

### సర్పంచ్ కూనూరు సాయికుమార్




**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా బోగారం గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం జాతీయ పతాకాన్ని గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ ఆవిష్కరించారు. అనంతరం ప్రజా పాలన దినోత్సవం ప్రాధాన్యతను వివరిస్తూ, గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బైకాని ఉమా మహేష్ యాదవ్, వార్డు సభ్యులు గోగు ప్రమీల రమేష్ యాదవ్, మేడి ఆంజనేయులు, వనం అండాలు యాదగిరి, గ్రామపంచాయతీ కార్యదర్శి ఏ. సుధా, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా గ్రామ ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

## జాతీయ పతాకా ఆవిష్కరణలో పాల్గొన్న 63 వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ సయ్యద్ విజయశ్రీ రాజ



**కాజీపేట్ , అక్షిత ప్రతినిధి:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 63వ డివిజన్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన హెడ్మాస్టర్. ఈ సందర్భంగా తెలంగాణ కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.


ఈ యొక్క కార్యక్రమంలో 63వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ సయ్యద్ విజయశ్రీ రజాలితో పాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మహిళా టీచర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



## గడ్డంపల్లి గ్రామంలో గణేశుని నిమజ్జన వేడుకలు

### గ్రామ సర్పంచ్ వెన్నెల శేఖర్



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** తెలకపల్లి మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామం లో గ్రామ సర్పంచి వెన్నెల శేఖర్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నాలను తొలగించి, సుఖసంతోషాలు మరియు శుభాలను ప్రసాదించే శ్రీ వినాయక స్వామివారి పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి, అనంతరం భక్తిశ్రద్ధలతో గణేశుని నిమజ్జనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం కలగాలని, మన గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది విజయవంతంగా ముందుకు సాగాలని శ్రీ వినాయక స్వామిని ప్రార్థించడం జరిగింది.

## గడ్డంపల్లి గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవం

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ వెన్నెల శేఖర్




**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం తెలకపల్లి మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ వెన్నెల శేఖర్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ దగ్గర జాతీయ జెండాను ఘనంగా ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పాల్గొని తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## సంక్షేమ,అభివృద్ధి ఫలాలు సమర్థవంతంగా అందించాలి

### ప్రజాపాలన దినోత్సవంలో జెండా ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్, సెప్టెంబర్ 17: తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17న వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా పోలీసు గౌరవ వందన స్వీకారం అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, ప్రజాపాలన దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్ , అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, డియార్వో విజయలక్ష్మి కలెక్టరేట్ అధికారుకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ..

### ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని, ఎంపీ కడియం కావ్య,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



**కాజిపేట్, అక్షిత ప్రతినిధి :** ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో డీసీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన వేడుకలకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజా పాలన దినోత్సవం ప్రాధాన్యతను గుర్తు చేసుకుంటూ సంబరాలు నిర్వహించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ.. హైదరాబాద్ సంస్థానం రజాకారుల పాలన నుంచి విముక్తి పొంది భారతదేశంలో విలీనమవడానికి ఎందరో మహనీయులు చేసిన త్యాగాలు, పోరాటాలు కీలకమని అన్నారు. నాటి స్వాతంత్ర్య పోరాటం నుంచి హైదరాబాద్ విమోచన ఉద్యమం వరకు ప్రజల హక్కుల కోసం అనేక మంది ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేశారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాతావరణంలో ప్రజాస్వామ్య పద్ధతిలో వేడుకలు జరుపుకుంటున్నామని పేర్కొన్నారు.

చరిత్రను వక్రీకరించి రాజకీయ ప్రయోజనాల కోసం తమ పాత్రను చాటుకునే ప్రయత్నాలు చేయడం సరికాదని ఎమ్మెల్యే అన్నారు. హైదరాబాద్ సంస్థానం విముక్తి కోసం జరిగిన పోరాటంలో కాంగ్రెస్ పార్టీతో పాటు అనేక మంది నాయకులు, ప్రజలు కీలక పాత్ర పోషించారని తెలిపారు. స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, నగర నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

### పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు కోలన్ సంతోష్ రెడ్డి

### స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్






**కాజిపేట్, అక్షిత ప్రతినిధి :** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్ అధ్వర్యంలో వడ్డేపల్లి పోస్ట్ ఆఫీస్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు కోలన్ సంతోష్ హాజరయ్యారు. అనంతరం బిజెపి నాయకులు చింతిరెడ్డి వివేక్ రెడ్డి అధ్వర్యంలో లైవ్ స్క్రీన్స్ ద్వారా తెలంగాణకు అందించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ "ఉచిత చాయ్ తాగండి... తెలంగాణకు మోదీ ఏం ఇచ్చారో తెలుసుకోండి!" అనే సందేశంతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాకు వందనం చేసి, తెలంగాణ విమోచన కోసం పోరాడిన అమరవీరులు, ఉద్యమకారుల త్యాగాలను స్మరించుకున్నారు. చాయ్‌తో చర్చ...అభివృద్ధి, సంక్షేమంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సరోత్తం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కూతురు రాజు, ప్రధాన కార్యదర్శి సంద్ర మధు, కార్యదర్శి అరణ్య రెడ్డి, ఎస్.సి మోర్చా జిల్లా అధ్యక్షులు పద్మ, రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు రుత్విక్, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి పాటిల్, ఐపీఎస్



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు-2026 లో భాగంగా నేడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి పాటిల్, ఐపీఎస్ జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆగస్టు 15న స్వాతంత్ర్యం వస్తే, నిజాం పాలనలో ఉన్న హైదరాబాద్ సంస్థాన ప్రజలకు స్వాతంత్ర్య సమరయోధుల వీరోచిత పోరాటాలు మరియు భారత సైనిక చర్య ఫలితంగా 1948 సెప్టెంబర్ 17న భారత యూనియన్‌లో కలవడం ద్వారా స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లభించాయని తెలిపారు.

దేశంలోని ఇతర సంస్థానాలు భారత యూనియన్‌లో విలీనమైనప్పటికీ, నిజాం రాజు ఇష్టపడకపోవడం మరియు ఖాసీం రజ్వీ నేతృత్వంలో ప్రజలపై హింసాత్మక ఘటనలు పెరిగిపోవడంతో చాకలి ఐలమ్మ, కొమురం భీమ్ వంటి మహానీయులు నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా పోరాటాలు సాగించారని గుర్తుచేశారు. ఈ పరిస్థితుల దృష్ట్యా అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, ఉప ప్రధాని హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ల చొరవతో, జనరల్ చౌదరి నేతృత్వంలో సైనిక చర్య (ఆపరేషన్ పోలో) చేపట్టి నిజాం ప్రాంతాన్ని భారత్‌లో విలీనం చేశారు. ఈ ప్రక్రియలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు.

ప్రతి ఒక్కరూ చరిత్రను గుర్తుంచుకోవాలని మరియు దాని ప్రాముఖ్యతను తెలుసుకోవాలని ఎస్పీ సూచించారు. ప్రస్తుతం జిల్లా పోలీసుల పనితీరు చాలా బాగుందని ప్రశంసిస్తూ, అదే ఉత్సాహంతో మరింత ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, డీఎస్పీ బుర్రి శ్రీనివాస్, సీఐ అశోక్ రెడ్డి, ఆర్ఐ జగన్, ఎస్ఐలు రమేష్, వెంకట్ రెడ్డి, ఆర్ఎస్ఐలు శివాజీ, గౌస్ పాషా, ప్రశాంత్, కళ్యాణ్, లలితతో పాటు ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులు మరియు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ పాలన

**పాలమూరు ఎంపీ డీకే అరుణ**

**ప్రపంచంలో భారత్‌ను అగ్రస్థానంలో నిలపడమే మోదీ లక్ష్యం**

**ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు**

**దివ్యాంగుల సంక్షేమానికి కేంద్రం పెద్దపీట**

**మోదీ జన్మదినం సందర్భంగా 149 మంది దివ్యాంగులకు సహాయక పరికరాలు**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** షాద్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అలింకో ఆధ్వర్యంలో రూ.21.21 లక్షల విలువైన 284 సహాయక ఉపకరణాలను 149 మంది దివ్యాంగులకు ఎంపీ డీకే అరుణ పంపిణీ చేశారు. అనంతరం దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసి, ఆశీస్సుల దీపం వెలిగించారు.

**దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ**

ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. బ్యాటరీ వాహనాలు, ట్రైసైకిళ్లు, వినికిడి పరికరాలు, చేతికర్రలు తదితర సహాయక పరికరాలను లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు.

ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని డీకే అరుణ తెలిపారు. సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల మధ్య ప్రతి ఇంటా ఆశీస్సుల దీపం వెలిగించి ప్రధానికి ఆశీస్సులు అందించాలని ఆమె పిలుపునిచ్చారు.

**సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవం**

సెప్టెంబర్ 17వ తేదీ హైదరాబాద్ సంస్థానం నిజాం పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైన రోజని డీకే అరుణ పేర్కొన్నారు. నిజాం పాలనలో ప్రజలు ఎదుర్కొన్న అకృత్యాలు, అరాచకాలు, హింసకు ముగింపు పలికేందుకు అప్పటి కేంద్ర హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య చేపట్టి హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేశారని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున విమోచన దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పార. నిరుపేద కుటుంబంలో జన్మించిన నరేంద్ర మోదీ పట్టుదలతో ముఖ్యమంత్రి స్థాయి నుంచి దేశ ప్రధానమంత్రి స్థాయికి ఎదిగారని డీకే అరుణ పేర్కొన్నారు. రైతులు, మహిళలు,



యువత అన్ని రంగాల్లో రాణించేలా కేంద్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహిళా సాధికారత కోసం రుణాలు, ఇతర అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు.

వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని డీకే అరుణ అన్నారు. ప్రపంచ దేశాల్లో భారత్ ఆర్థికంగా మరింత ముందుకు సాగాల్సిన అవసరం ఉందని, భవిష్యత్‌లో అగ్రస్థానానికి చేరుకుని అభివృద్ధి చెందిన దేశంగా మారాలని ఆకాంక్షించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని సూచించారు.

**రక్తదాన శిబిరం సందర్శన**

అనంతరం బీజేపీ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎంపీ డీకే అరుణ సందర్శించారు. రక్తదాతలకు ధ్రువపత్రాలను అందజేశారు. అనంతరం పోషణ్ అభియాన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, తహసీల్దార్, బీజేపీ నాయకులు అందే బాబయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## జనంపల్లిలో పెన్షన్ దరఖాస్తుల పరిశీలన



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట మండలం,జనంపల్లి గ్రామంలో పెన్షన్ దరఖాస్తుల పరిశీలన, వివరాల నమోదు కార్యక్రమం కొనసాగుతోంది. గ్రామంలో పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, అర్హతకు సంబంధించిన వివరాలను చేయూత యాప్‌లో నమోదు చేస్తున్నారు. దరఖాస్తు దారుల వివరాలు, సంబంధిత ధ్రువపత్రాలను పరిశీలిస్తూ ప్రక్రియను పూర్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరోజ, ఎంపీడీఓ ఆవుల రాములు, పంచాయతీ కార్యదర్శి అయ్యప్ప రెడ్డి పాల్గొని పెన్షన్ దరఖాస్తుల పరిశీలన, చేయూత యాప్‌లో వివరాల నమోదును పర్యవేక్షించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం

**బీజేపీ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్**



**చౌటుప్పల్ / అక్షిత న్యూస్:** భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో గురు వారం సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవంను పురస్కరించుకొని చౌటుప్పల్ మున్సిపల్ పార్టీ కార్యాలయంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ అధ్యక్షతన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ జెండాకు వందనం చేసి తెలంగాణ విమోచన కోసం పోరాడిన అమరవీరులు, ఉద్యమకారుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కడారి కల్పన యాదవ్ మాట్లాడుతూ... తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా చేపట్టాలన్నారు. అనంతరం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 76వ జన్మదినం పురస్కరించుకొని సేవా సంకల్పం కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని అమ్మానాన్న అనాధాశ్రమంలో కాసుల వెంకటేశం సరస్వతి దంపతులచే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల బిక్షం గౌడ్, బిజెపి జిల్లా మాజీ కమిటీ ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య,మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, కౌన్సిలర్ పోలపల్లి లక్ష్మీ ముత్తయ్య, రమణ గోని దీపిక, కంచర్ల గోవర్ధన్ రెడ్డి,ఉడుగు వెంకటేశం గౌడ్,రిక్కల సుధాకర్ రెడ్డి,దిండు భాస్కర్, ఆలే చిరంజీవి,గోశిక పురుషోత్తం,నల్ల అంజయ్య, కడారి ఐలయ్య, అమృతం దశరథ, ఉప్పు ఆంజనేయులు, గుండెబోయిన వేణు,చెరుకు శివ, వరగంటి భాను ప్రకాష్, ఊదరి రంగయ్య, బూత్ అధ్యక్షులు ఇటికాల దామోదర్ రెడ్డి, బాతరాజు ప్రవీణ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యలగూడెం గ్రామపంచాయతీలో ప్రజా పాలన దినోత్సవం

**గ్రామ సర్పంచ్ కైరం కొండ స్వప్న అశోక్**



**చౌటుప్పల్/ అక్షిత న్యూస్:** చౌటుప్పల్ మండలం, కొయ్యలగూడెం గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ కైరం కొండ స్వప్న అశోక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తెలంగాణ విమోచన కోసం పోరాడిన అమరవీరులు, ఉద్యమకారుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జిల్లా పవన్,కార్యదర్శి జ్యోతి, వార్డు సభ్యులు ఉపేందర్, వరలక్ష్మి, సుజాత, గడ్డం అశోక్, ఎర్రగుంట నర్సింహా,వనం సురేందర్, జెల్ల పాండు,ఉదరి ప్రసాద్,లలిత లు పాల్గొన్నారు.

## కుల వివక్షకు వ్యతిరేకంగా ఆత్మగౌరవాన్ని చాటుతూ

# సూరారంలో ఎమ్మార్పీఎస్ జెండా పండుగ

**మాదిగల ఆత్మగౌరవం కోసం మంద కృష్ణ మాదిగ సాగించిన పోరాటాలను కొనసాగిస్తాం**

**బిర్రు మహేందర్ మాదిగ**

**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా నకిరేకల్ నియోజకవర్గం రామన్నపేట మండలం సూరారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జెండా పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్‌చార్జి బిర్రు మహేందర్ మాదిగ హాజరైయ్యారు. ఇటీవల బోనాల పండుగ సందర్భంగా మాదిగలపై కుల వివక్షతో దాడి జరిగిందని పేర్కొంటూ సామాజిక సమానత్వం, ఆత్మగౌరవాన్ని చాటేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డప్పు చప్పుళ్లతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజం ఆత్మగౌరవంతో తలెత్తుకుని నిలబడేందుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ మూడు దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నారని అన్నారు. 1994లో ఎమ్మార్పీఎస్ స్థాపనతో మాదిగలు ఎదుర్కొంటున్న సామాజిక, విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ వెనుకబాటుతనాన్ని సమాజం ముందుకు తీసుకువచ్చారని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ కోసం సాగిన ఉద్యమం దేశవ్యాప్తంగా చర్చకు



దారితీసిందన్నారు. 2024లో సుప్రీంకోర్టు ఎస్సీ ఉపవర్గీకరణకు రాష్ట్రాలకు అధికారం ఉందని ఇచ్చిన తీర్పు ఈ అంశంపై సాగిన దీర్ఘకాల ఉద్యమంలో కీలక పరిణామమని ఆయన పేర్కొన్నారు. అన్యాయం జరిగితే బాధితులకు అండగా నిలుస్తాం మంద కృష్ణ మాదిగ ఉద్యమం కేవలం రిజర్వేషన్ల అంశానికే పరిమితం కాదని, పీడితులు, అణగారిన వర్గాలు, బాధితులకు అండగా నిలిచే సామాజిక ఉద్యమమని బిర్రు మహేందర్ మాదిగ అన్నారు. ఎక్కడ కుల వివక్ష, అన్యాయం జరిగినా బాధితుల తరఫున ప్రశ్నిస్తామని తెలిపారు.గ్రామాల్లో కుల వివక్ష పేరుతో జరిగే దాడులు, అవమానాలు సమాజానికి మంచివి కావని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన సమానత్వం, స్వేచ్ఛ, గౌరవాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. మాదిగలపై జరిగే వివక్షను ప్రశ్నించడం ఇతర వర్గాలపై ద్వేషం కాదని, ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం, సమాన హక్కులు ఉండాలనే లక్ష్యంతో ఎమ్మార్పీఎస్ పనిచేస్తుందని స్పష్టం చేశారు. “జెండా పండుగ అంటే కేవలం జెండా ఎగరవేయడం కాదు.. మన హక్కులను గుర్తు చేసుకోవడం, ఆత్మగౌరవాన్ని చాటుకోవడం, అన్యాయానికి వ్యతిరేకంగా ఐక్యంగా నిలబడటం” అని బిర్రు మహేందర్ మాదిగ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు దండోరా మల్లేష్ మాదిగ, కక్కిరేణి పాపన్న మాదిగ, మండల ఇంచార్జి నల్ల స్వామి మాదిగ,మండల అధ్యక్షులు నోముల చిరంజీవి మాదిగ, బండెల నరేష్, బొడ్డు శంకరయ్య మాదిగ, వంగాల మారన్న మాదిగ, ఉత్తటూరు సర్పంచ్ రామకృష్ణ మాదిగ, మంద చంద్రయ్య మాదిగ, గ్యార కృష్ణ, మేడి కృష్ణ మాదిగ, నోముల విష్ణు, నోముల కృష్ణ, దేవేందర్, చిప్పలపల్లి జితేందర్, బండెల నర్సింహ్మా మాదిగ, బండెల వెంకన్న మాదిగ, బండెల సైదులు మాదిగ, మల్లేష్ మాదిగ, సత్తన్న మాదిగ, బందల లింగయ్య, సాయిలు, మహేష్, పవన్, మేడి సైదులు, బందల రవి, బందరు నవీన్, నాగరాజు, బందల స్వామి తదితరులు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ డి.జానకి



**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గురువారం జోగులాంబ జోన్--ఎ×× డీఐజీ కార్యాలయం మరియు మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా ఎస్పీ డి. జానకి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజలకు, పోలీసు అధికారులు మరియు సిబ్బందికి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోలీసు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన, బాధ్యతాయుతమైన పోలీసు సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం అందించడం, ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి నమ్మకాన్ని మరింత బలోపేతం చేసే విధంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజ్ ఉద్దీన్, రూరల్ సీఐ గాంధీ నాయక్, ఆర్‌ఐలు కృష్ణయ్య, నగేష్, అశోక్ కుమార్, ఆర్‌ఎస్‌ఐలు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేషనల్ సైన్స్ సెమినార్‌లో క్రిష్ణవేణి విద్యార్థులకు ప్రతిభ

**జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి కైవసం**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** జిల్లా కేంద్రంలో నిర్వహించిన నేషనల్ సైన్స్ సెమినార్‌లో మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించారు. ఈ విషయాన్ని పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి తెలిపారు. భువనగిరి జిల్లా కేంద్రంలోని బీచ్ మహల్ హైస్కూల్లో "ఇండియన్ ఎనర్జీ బాస్కెట్--2047" అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌లో క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు తస్లీం ఖానం, ఎస్. శ్రీకారుణ్య పాల్గొన్నారు. విద్యార్థులు అంశంపై సమగ్ర విశ్లేషణతో పాటు రూపొందించిన అద్భుతమైన వీడియో ప్రదర్శన ద్వారా నిర్వాహకులు, న్యాయనిర్ణేతలను ఆకట్టుకుని ద్వితీయ బహుమతిని సాధించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు ప్రతిభను వెలికితీయడానికి పాఠశాల తరఫున నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులను తీర్చిదిద్దిన గైడ్ టీచర్ మురళి సార్తో పాటు సహకరించిన ఉపాధ్యాయులను పాఠశాల ప్రిన్సిపాల్ బి. సురేష్, అకాడమిక్ డైరెక్టర్ జె.వి.ఎన్.ఎస్. మణి, ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థుల విజయంతో పాఠశాలలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

## ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడమే

# తెలంగాణ వీరులకు నిజమైన నివాళి

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమైన రోజు**

**తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించిన ప్రభుత్వం**

**పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ చరిత్రలో ఎంతో ప్రాధాన్యత కలిగిన సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని ప్రభుత్వం అధికారికంగా కార్యక్రమాలు నిర్వహించింది. ఇందులో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, అమర వీరుల స్తూపం, ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ వైస్ చైర్మన్ అందేమోహన్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ ఆర్డీవో సరిత, ఎంపీడీవో శ్రీకాంత్, తహసీల్దార్ నాగయ్యతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ విమోచన



పోరాటంలో ప్రాణత్యాగం చేసిన యోధులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఎంతో ప్రాధాన్యత కలిగిన రోజని అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు సాగించిన పోరాటం, ప్రజాస్వామ్యం కోసం జరిగిన ఉద్యమాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. నిజాం సైనిక దళాలైన రజాకార్ల దాడులు, అణచివేతకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు యోధులు, కాంగ్రెస్ నాయకులు, సామాన్య ప్రజలు వివిధ రూపాల్లో పోరాటాలు సాగించారని తెలిపారు. ప్రజల పోరాటాలకు తోడు భారత ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ పోలో' అనంతరం నిజాం పాలన ముగిసి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని పేర్కొన్నారు.

తెలంగాణ విమోచన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఎమ్మెల్యే శంకర్ పిలుపునిచ్చారు. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, సమానత్వం కోసం వారు చేసిన త్యాగాల స్ఫూర్తితో ప్రజల సంక్షేమం కోసం పనిచేయాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందన్నారు.

తెలంగాణ చరిత్రను భావితరాలకు అందించడంతో పాటు, ప్రజాస్వామ్య విలువలు, జాతీయ సమైక్యతను మరింత బలోపేతం చేయాలని ఆయన అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ద్వారా పోరాట చరిత్రకు తగిన గౌరవం లభిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమం లో పాల్గొన్న షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ కన్వీనర్ రఘు నాయక్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు వెంకట్ రాంరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చల్ల శ్రీకాంత్ రెడ్డి, వైస్ చైర్మన్ తుపాకుల శేఖర్,సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, దంగు శ్రీనివాస్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాయ్ కల్ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు నల్ల మోని శ్రీధర్, కౌన్సిలర్లు అగ్గనూర్ విశాల విశ్వం,పెంటయ్య, రాజు నాయక్, బచ్చలి నరేష్, కొప్పునూర్ ప్రవీణ్, దిలీప్ కుమార్,జామల్ పూర్ సంతోషి బాయి ,మురళి మోహన్ అప్పి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం, ఎస్సీ విభాగం నేత జాంగారి రవి,నేతలు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు వావిలాల సుజీవన్, సయ్యద్ ఖదీర్ , సోలి పూర్ శ్రీశైలం గౌడ్, జేఏసీ నేతలు జనార్ధన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరణకర్, నక్క బాలరాజు,రాము, గోధ మాధవులు యాదవ్, ముబరక్, సాదక్, గోధా మదవులు, డాకం మనీష్,రవితేజ చిన్న,తంగేడ్ పల్లి శంకర్, జాంగారి జంగయ్య, మోహన్ నాయక్,నిరటి వాసు, మంగ అశోక్, జగదీష్, సుమన్ నాయక్, బీరప్ప,శేఖర్, కృష్ణ, మట్ట వెంకటేష్, రాజు పట్టణ కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు..

## అంబేద్కర్‌పై

# అవమానకర వ్యాఖ్యలు సహించం

**హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.. జాతీయ రహదారిపై అంబేద్కర్ యువజన సంఘం నిరసన**



**నిర్మల్ అక్షిత బ్యూరో, సెప్టెంబర్ 17:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కించపరిచే విధంగా పోస్టులు చేసిన హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. భైంసా మండలం వానల్పాడ్ గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కమిటీ పిలుపు మేరకు వివిధ మండలాల నుంచి నాయకులు, సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎంపెల్లి నాగ లక్ష్మీ – వినోద్ ఉప సర్పంచ్ సాయిరెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌పై ప్రభుత్వం, పోలీసులు వెంటనే స్పందించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ విలువలను కించపరిచే విధంగా ఎలాంటి వ్యాఖ్యలు చేసినా ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తారని పేర్కొన్నారు. ఈ నెల 18న విడుదల చేయనున్నట్లు ప్రకటించిన 'కల్పిత నాయకుడు' పుస్తకాన్ని ప్రభుత్వం వెంటనే అడ్డుకోవాలని వారు కోరారు. అనంతరం ఆందోళనకారులు 'హమారా ప్రసాద్ ఖబర్దార్' అంటూ నినాదాలు చేస్తూ నిర్మల్--భైంసా జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. అంబేద్కర్ గౌరవాన్ని కాపాడేందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్యం రెడ్డి రామ్‌కుమార్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రాహుల్, జనార్ధన్, అంబదాస్, జి. నారాయణతో పాటు మండల, గ్రామస్థాయి నాయకులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.సి, ఎస్ టి.ల సమస్యల పరిష్కారంలో
# ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### రాష్ట్ర ఎస్ సి ఎస్.టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

### ఎస్.ఎస్.టి సబ్‌ప్లాన్ నిధులను నిర్దేశిత ప్రయోజనాలకే వినియోగించాలి

### రోస్టర్, రిజర్వేషన్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలి





**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** భూ సమస్యలు, అట్రాసిటీ కేసులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఎస్.సి.,ఎస్.టి సబ్‌ప్లాన్ నిధుల వినియోగం, ఉద్యోగుల పదోన్నతులు, నియామకాల్లో రోస్టర్ పాయింట్ల అమలు, రిజర్వేషన్ల తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు.

గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్,కొంకటి లక్ష్మీనారాయణలతో కలిసి జిల్లా అధికారులతో ఎస్.సి, ఎస్.టి.లకు సంబంధించిన వివిధ అంశాలపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, ముఖ్యంగా ఎస్.సి.ఎస్.టి సబ్‌ప్లాన్‌కు సంబంధించిన నిధులను నిబంధనల ప్రకారం వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సబ్‌ప్లాన్ నిధులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర అవసరాలకు మళ్లించకుండా వారి ఆవాస ప్రాంతాలలోనే

ఆయా సామాజిక వర్గాల సంక్షేమం, అభివృద్ధికే వినియోగించాలని స్పష్టం చేశారు.

ప్రభుత్వ శాఖల్లో ఇంజినీరింగ్ అనుమతులు తదితర ప్రక్రియల్లో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పనుల అమలులో లోపాలు లేదా నిబంధనల ఉల్లంఘనలు చోటు చేసుకుంటే ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలు ఇంజనీరింగ్ అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

ఆర్‌అండ్‌బీ, ఇంజినీరింగ్, పంచాయతీరాజ్, ఇరిగేషన్ తదితర శాఖల పనులను నిర్దేశిత ప్రమాణాలు, నిబంధనల ప్రకారం చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు సానుకూలంగా, మానవతా దృక్పథంతో స్పందించాలని కోరారు.

ప్రజా సంక్షేమం, ప్రజా సేవకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అధికారులు పనిచేయాలని అన్నారు. తరతరాలుగా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన పేద వర్గాల సమస్యలను మానవతా దృక్పథంతో పరిశీలించి, న్యాయబద్ధంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు.

**సంక్షేమ మౌలిక వసతులకు ప్రాధాన్యత**

ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి సంబంధించిన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని చైర్మన్ సూచించారు. అవసరమైన చోట అంగన్‌వాడీ భవనాలు, భవనాలు, మౌలిక వసతుల పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు.వి.బి.జి రామ్ కింద చేపట్టే పనుల్లో

గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ కనెక్షన్, ఫ్యాన్లు, లైట్లు వంటి సౌకర్యాలు ఉండేలా చూడాలని ఆదేశించారు.

రోస్టర్ పాయింట్లు, రిజర్వేషన్ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చేరేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహిస్తున్న ఎస్.సి.,ఎస్. టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (డీవీఎంసీ) సమావేశాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు జిల్లా కలెక్టర్, ఎస్పీలను కమిషన్ చైర్మన్ అభినందించారు. అయితే సివిల్ రైట్స్ డే సమావేశాల్లో సంబంధిత అధికారులు తప్పనిసరిగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

సివిల్ రైట్స్ డే సమావేశాలకు తహసీల్దార్లు, పోలీస్ శాఖ నుంచి సంబంధిత ఎస్ఐలు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా స్థాయిలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్, ఎస్పీలను కోరారు. సంబంధిత అధికారులు గైర్హాజరై వారి స్థానంలో కింది స్థాయి సిబ్బందిని పంపితే సమావేశాల ఉద్దేశం నెరవేరదని అన్నారు. ఎస్సీ, ఎస్టీల సమస్యలను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా మానవతా దృక్పథంతో పరిష్కరించాలని చైర్మన్ కోరారు. ముఖ్యంగా పోలీస్ స్టేషన్లకు ఫిర్యాదు చేసేందుకు వచ్చే ప్రజలతో మర్యాదగా, గౌరవంగా వ్యవహరించాలని ఎస్పీని కోరారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్పీ డి. జానకి, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, డీఆర్వో నిర్మల, జిల్లా ఎస్సీ సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి సునీత,, జిల్లా అధికారులు, ఎం.పి.డి.ఓ.లు,తహశీల్దార్ లు,మున్సిపల్ కమిషనర్ లు,పబ్లిక్,అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు, ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రతినిధులు, పిటిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలో ఘనంగా ‘తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం’

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం,



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, సీపీవో కార్యాలయంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం ప్రజాస్వామిక భారత సమాఖ్యలో అంతర్భాగమైన చారిత్రక సందర్భాన్ని స్మరించుకుంటూ ప్రజాపాలన దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని పేర్కొన్నారు.ప్రజా సంక్షేమం, చట్టబద్ధ పాలన, సమాజ శాంతిభద్రతల పరిరక్షణే పోలీసు వ్యవస్థ ప్రథమ కర్తవ్యమని అన్నారు. పౌరులందరికీ సత్వర న్యాయం అందించేందుకు, పారదర్శకతతో కూడిన పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీలు, ఏసీపీలు, సీఐలు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, కమిషనరేట్ పరిపాలనా అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి

### ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




**కరీంనగర్ అక్షిత బ్యూరో:** వ్యాధుల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం కలెక్టరేట్ వద్ద స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల పోస్టర్ ను మంత్రి కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) శ్రీనివాసరెడ్డి, నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డిఓ షర్మిల, డీఆర్డీఓ గీత తదితర అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. శుభ్రతకు పెద్దపీట వేస్తూ ప్లాస్టిక్ నిర్మూలన, చెత్త చెదారం తొలగింపునకు పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు.

పట్టణాలు, గ్రామాలు శుభ్రంగా ఉంటేనే దేశం అభివృద్ధి బాటలో నడుస్తుందని పేర్కొన్నారు.

# విశ్వకర్మ చేతివృత్తులకు ఆద్యుడు

### చేతివృత్తుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది

### రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి,

**నాగర్ కర్నూల్,అక్షిత ప్రతినిధి:** భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని గురువారం నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ......, భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ చేతివృత్తులకు ఆద్యుడని, చేతివృత్తులు, కళలు, నైపుణ్యాలకు విశ్వకర్మ ఆదర్శప్రాయుడని, సమాజ నిర్మాణంలో చేతివృత్తిదారుల పాత్ర ఎంతో కీలకమని హిందూ పురాణాలు, వేద సంప్రదాయాల్లో భగవాన్ విశ్వకర్మకు విశిష్ట స్థానం ఉందన్నారు. ఋగ్వేదం, కృష్ణ యజుర్వేదంలో విశ్వకర్మను సృష్టికర్తగా పరిగణించినట్లు తెలిపారు. సృష్టి నిర్మాణానికి ప్రతీకగా, శిల్పకళ, వాస్తుకళ, వివిధ చేతివృత్తులకు ఆద్యుడిగా విశ్వకర్మను ప్రజలు కొలుస్తారని,

తరతరాలుగా తమ నైపుణ్యాలను, వృత్తి సంప్రదాయాలను కొనసాగిస్తూ సమాజానికి సేవలందిస్తున్న చేతివృత్తిదారులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వారి నైపుణ్యాలను ఆధునిక సాంకేతికతతో అనుసంధానం చేసి ఆర్థికంగా మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ......, సమాజ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రాచీన కాలం నుంచి తమ నైపుణ్యం, శ్రమ, సృజనాత్మకతతో సమాజ అభివృద్ధికి విశ్వకర్మలు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా అండగా నిలవడంతో పాటు, వారికి అవసరమైన శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ.... రాష్ట్ర



ప్రభుత్వ ఆదేశాల మేరకు విశ్వకర్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రాచీన కాలం నుంచే విశ్వకర్ములు తమ అద్భుతమైన నైపుణ్యంతో కళలు, వృత్తులు, నిర్మాణ రంగాలకు విశిష్ట సేవలు అందించారని తెలిపారు. వారి నైపుణ్యం, కృషి, సేవలను భావితరాలకు తెలియజేసేందుకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, అదనపు కలెక్టర్లు బి. చెన్నయ్య, దేవ సహాయం, నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు, బీసీ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



# విమోచన దినోత్సవం కాదు ముమ్మాటికి విలీన దినోత్సవం

**తెలంగాణ ప్రజలకు శాశ్వత శత్రువు కాంగ్రెస్**

**కాంగ్రెస్ పాలనలో అస్తవ్యస్త పరిస్థితులలో తెలంగాణ**

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** విమోచన దినోత్సవం కాదు ముమ్మాటికి విలీన దినోత్సవం అని, తెలంగాణ ప్రజలకు శాశ్వత శత్రువు కాంగ్రెస్ పార్టీ అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. తెలంగాణ విలీన దినోత్సవం సెప్టెంబర్ 17సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ సమైక్యత, సమగ్రత కోసం నాటి నిజాం సంస్థానం భారత యూనియన్ లో 1948సెప్టెంబర్ 17న విలీనం చేయబడ్డది కాబట్టి ఇది ముమ్మాటికి విలీన దినోత్సవంగా జరుపుకోవాలని పునరుద్ఘాటించారు. ప్రజలు కోసం సాయుధ పోరాటం చేసి ఎందరో అమరులై ప్రజాస్వామ్యం,హక్కులు,సమైక్యత కోసం భారత యూనియన్ లో విలీనం అయినారని అందుకే జాతీయ సమైక్యత దినోత్సవంగా బి.ఆర్.ఎస్ భావిస్తోందని అన్నారు. నాటి నుండి నేటి వరకు తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ శాశ్వత శత్రువుగా చరిత్రలో నిలిచిపోయిందని ముమ్మాటికి తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీసిన పార్టీ కాంగ్రెస్ అని దుయ్యబట్టారు. నేటి కాంగ్రెస్ పార్టీ పాలనలో కరెంట్ కోతలతో,సాగు జలాల కొరతతో,యూరియా కొరతతో,సంక్షేమ పథకాల కొరతతో తెలంగాణలో అస్తవ్యస్త పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వంపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్ వాకిటి.శ్రీధర్, పలుస.రమేష్ గౌడ్ నందిమల్ల.అశోక్, గంధం.పరంజ్యోతి వనం.రాములు,దిలీప్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి,వెంకటస్వామి,శివరామ్ రెడ్డి, ఉంగ్లం.తిరుమల్, చంద్రశేఖర్ నాయక్,జాత్య నాయక్, దేవర్ల.నరసింహ,కౌన్సిలర్స్ భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి,మురళి సాగర్,స్వాతి హరిబాబు,శిరీష రమేష్ గౌడ్,పలుస.శంకర్ గౌడ్,గులాం ఖాదర్ ఖాన్,జోహెబ్ హుస్సేన్, చిట్యాల.రాము, మంద.రాము,మహిళా నాయకురాలు నాగమ్మ,కవిత నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రవీందర్ యాదవ్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో సేవా కార్యక్రమం

**పండ్లు, బ్రెడ్ పంపిణీ.. అనంతరం కేక్ కటింగ్**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** ప్రజల మనిషి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ జన్మదినం సందర్భంగా షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో సేవా కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ యువనాయకులు కొండ మల్లేష్ ఆధ్వర్యంలో ఆసుపత్రిలోని రోగులు, వారి సహాయకులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి రవీందర్ యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ ప్రజలకు మరింత సేవ చేయాలని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకట్ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ విఠల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, కౌన్సిలర్లు వసంత శ్రీనివాస్, శారద శేఖర్, జయలక్ష్మి కిషోర్, వాణి పాండురంగారెడ్డి, గౌస్ జానీ, మహమ్మద్ ఎజాజ్ (అడ్డు) గోపాల్, శివ ఎస్పీ, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, యుగంధర్, కానుగు అంతయ్య, నందకిషోర్, చిన్న యాదగిరి, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, బీపీరి రవి, ఆకుల శ్రీను, లంకాల రాఘవేందర్ రెడ్డి, సలీంమొద్దీన్, రాజేందర్ సింగ్, నందిగామ శ్రీనివాస్, మల్చలం భిక్షపతి, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, పట్టణ, గ్రామ వార్డు అధ్యక్షులు, బీఆర్ఎస్ యువనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ కల్పిత నాయకుడు అనే పుస్తక విడుదల ఆపాలి


**హమార ప్రసాద్‌ను అరెస్టు చేసి అతని మీద ఉ,పా..కేసు నమోదు చేయాలని వెల్దండ ఎస్సై కి ఫిర్యాదు చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు**



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** వెల్దండ మండల పోలీస్ స్టేషన్లో గురువారం నాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పిత నాయకుడు అనే పుస్తకాన్ని ఈనెల 18న ఆవిష్కరిస్తానని హమార ప్రసాద్ ప్రకటించడం పట్ల ఎమ్మార్పీఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు నిరాధారమైనటువంటి ఆరోపణలతో వస్తున్నటువంటి పుస్తక విడుదలను ఆపేసి వెంటనే హమార ప్రసాద్ ను అరెస్టు చేసి అతని మీద ఉప కేసు పెట్టి జైల్లోనే ఉండే విధంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ప్రపంచం మొత్తమే గర్వించదగ్గ మేధావి అంబేద్కర్ అని కొనియాడుతున్న వేళ ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు సరికాదని హెచ్చరించారు.హమారా ప్రసాద్ అనే దుర్మార్గుడు గతంలో కూడా ఆనాడు గాంధీని గాడ్సే చంపిన విధంగా ఆ రోజుల్లో నేను పుట్టి ఉంటే అంబేద్కర్ను కాల్చి చంపే వాడిని అని టీవీ ఛానల్ లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన ఇతన్ని జైల్లోనే మగ్గే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు కలకొండ యాదగిరి ఆధ్వర్యంలో వెల్దండ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ యుగేంధర్ రెడ్డికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి తాలూకా అధ్యక్షులు తాండ్ర బాలు,తాలూకా ఇన్చార్జ్ కష్పాకుల రవికుమార్,తాలూకా ఉపాధ్యక్షులు దూళ్ళ రామస్వామి,ప్రధాన కార్యదర్శి ఈదులపల్లి రామకృష్ణ,కార్యదర్శి ఈదులపల్లి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణంపై నగర కమిషనర్‌కు ఫిర్యాదు

**దౌర్జన్యం బెదిరింపులపై సిపికి బాధితురాలు షేక్ సల్మా ఫిర్యాదు**



Office of the Commissioner of Police, Karimnagar

Dt: 17/9/26

SL.No. 2 C.No. 1186 /CCC/2026

Endorsed to. Inspr KNR-III(T)

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ నగరంలోని ఖాన్ పురా (రోడ్ నంబరు 6) ప్రాంతంలో ఎలాంటి మున్సిపల్ అనుమతులు లేకుండా అక్రమంగా చేపట్టిన భవన నిర్మాణంతో పాటు దౌర్జన్యాలకు, ఆస్తి ధ్వంసానికి పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం రోజున బాధితురాలు షేక్ సల్మా కరీంనగర్ పోలీస్ కమిషనర్ , నగరపాలక సంస్థకమిషనర్లకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఇంటికి ఆనుకుని ఉన్న సాహెరా బేగం ఎలాంటి మున్సిపల్ నిబంధనలు, అనుమతులు పాటించకుండా అక్రమంగా 3 ఫ్లోర్ల భవన నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఉద్దేశ పూర్వకంగా వర్షపు నీరు పూర్తిగా బాధితురాలి ఇంటిలోకి వచ్చే విధంగా నిర్మాణ పనులు చేపట్టారు. .వర్షపు నీటిని ఇంటిలోకి రాకుండా , నివారించుకోవడానికి తాత్కాలిక పనులు చేస్తుండగా, సాహెరా బేగంతో పాటు మరో ముగ్గురు మహిళలు బలవంతంగా ఆ నిర్మాణాన్ని కూల్చివేశారు. ఈ దౌర్జన్యంలో షేక్ సల్మా ఇంటి కిటికీ అద్దాలు, పిఒపి ధ్వంసమై సుమారు రూ. 50,000/- ఆర్థిక నష్టం వాటిల్లింది. సహేరా బేగం సౌదీ అరేబియాలో ఉంటున్న ఆమె సోదరుడు షేక్ రజాక్ ప్రోద్బలంతో స్థానికులు సలీం, బేబీ, మస్రు తదితరుల సపోర్ట్ తో తమపై నిరంతరం దౌర్జన్యాలకు పాల్పడుతుందని, ఆమె వల్ల , వారి కుటుంబ సభ్యుల వాళ్ళ తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని షేక్ సల్మా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై స్థానిక 3-టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్లగా సిబ్బంది స్వీకరించడానికి నిరాకరించినట్లు బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. చట్టవి రుద్ధంగా అక్రమ నిర్మాణం చేపట్టి, దౌర్జన్యాలకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిపై సమగ్ర విచారణ జరిపి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని , తమ ప్రాణాలకు, ఆస్తికి తగిన రక్షణ కల్పించి న్యాయం చేయాలని బాధితురాలు షేక్ సల్మా పోలీస్ కమిషనర్, మున్సిపల్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులను కోరారు.

## గ్రామీణ ప్రతిభకు ఎంబీబీఎస్ పట్టా బాట

**గాడ్‌చంద గ్రామానికి చెందిన త్రిష, శ్రావణికి వైద్య సీట్లు**

**ప్రజాపాలన దినోత్సవ వేళ ఘన సన్మానం...**

**సర్పంచ్ కరిపె శోభారాణి శ్యాంసుందర్**






**లోకేశ్వరం, సెప్టెంబర్ 17 అక్షిత న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని నిరూపిస్తూ నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం గాడ్‌చంద గ్రామానికి చెందిన పినాని త్రిష, బంతి శ్రావణి ఎంబీబీఎస్ సీట్లు సాధించారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా వీరి విజయాన్ని పురస్కరించుకుని సర్పంచ్ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

వైద్య విద్యలో సీట్లు సాధించిన త్రిష, శ్రావణిలను గ్రామ సర్పంచ్ కరిపె శోభారాణి--శ్యాంసుందర్ శాలువాలతో సత్కరించి అభినందించారు. గ్రామీణ వాతావరణంలో ఎన్నో సవాళ్లను అధిగమించి వైద్య విద్యలో అడుగుపెట్టడం అభినందనీయమన్నారు. విద్యార్థినుల విజయం గ్రామంలోని ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో వైద్యులుగా ఉన్నతంగా ఎదిగి సమాజానికి సేవలందించాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా విద్యార్థినుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, మాజీ సర్పంచ్‌లు వెంకట్‌రావు, గంగన్న, మాజీ ఎంపీటీసీ సాయన్న, వీడీసీ చైర్మన్ మురళీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు...